101843

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

101843

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 211 * హైద్రాబాదు 11—8—1963 ఆదివారం 4 పేజీలు 7 నయాపైసలు

ఆహార ధాన్యాల వ్యాపారంపై తీసుకొనదగు లాభాలు

కలకత్తా, ఆగస్టు 10: బియ్యం, గోధుమ, మొక్కజొన్న ధాన్యములపై టోకు వ్యాపారస్తులు ఏ మేరకు లాభాన్ని తీసుకొనవచ్చో నిర్ణయిస్తూ డిఫెన్స్ ఆఫ్ ఇండియా నిబంధనల అనుసరించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం త్వరలో ఒక ఉత్తర్వును జారీ చేయగలదని పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి పి. సి. సేన్ తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకొనబోయే ఈ చర్యకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కలదు. తాత్కాలిక ఖర్చులుపోను ఒకటిన్నర నుండి రెండు శాతము వరకు టోకు వర్తకులు ఆహారధాన్యాలపై లాభాన్ని తీసుకొనుటకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అనుమతించవచ్చునని తలచబడుతున్నది.

ప్రాథమిక విద్యాబోధన మహిళలకు అప్పగింత

చండీగర్, ఆగస్టు 10

వచ్చే సంవత్సరం మధ్యకాలం వరకు పంజాబ్‌లోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయినులచే నిర్వహింపబడుతవి.

జిల్లా మరియు సర్కిల్ విద్యా శాఖ అధికారుల సమావేశములో ఇట్టి నిర్ణయం చేసుకొనబడింది. ప్రస్తుతం పంజాబులోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినులు 14 వేల మంది పనిచేస్తున్నారు. ఈ ఏడు మరో నాల్గువేల మంది నియమింపబడుతారు. అన్ని ప్రాథమిక పాఠశాలలు క్రమంగా బాల బాలికలు ఉభయులకు ప్రవేశంగల పాఠశాలలుగా మార్చబడుతవి.

పదవులనుండి వైదొలగ ముఖ్యమంత్రుల సంసిద్ధత

కామరాజ్ ప్రతిపాదనపై ఏ. ఐ. సి. సి. "చరిత్రాత్మక" నిర్ణయం

ప్రధానితప్ప మిగతానాయకులందరూ పదవీవదలి సంస్థాగతమైనపనికి అంకితం కావాలని తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ప్రధాన మంత్రి నెహ్రూమినహా, అధికారంలోగలమిగతా నాయకులందరూ పదవీ విరమణచేసి, కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాలకు అంకితంకావాలన్న "చరిత్రాత్మకమైన" నిర్ణయాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘం నేడిక్కడ గైకొన్నది.

గత రాత్రి కాంగ్రెస్ కార్యవర్గం గయికొన్న తీర్మానానికి అనుకూలముగా నేడు అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఏకగ్రీవంగా ఓటు చేసినది.

పలువురు ముఖ్యమంత్రులు, కేంద్ర రాష్ట్ర మంత్రులు సమర్పించే రాజీనామాలకు సంబంధించి నిర్ణయము గయికొనే అధికారం శ్రీ నెహ్రూకు దత్తంచేస్తూ కార్యవర్గంతీర్మానించింది. దేశ శ్రేయస్సుదృష్ట్యా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అధికారంలోనే కొనసాగాలనీ ఆ తీర్మానంలో పేర్కొనబడినది.

నేడు కాంగ్రెస్‌కమిటీ ఏకగ్రీవంగా గైకొన్న నిర్ణయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ ఇది ఒక చరిత్రాత్మకమైన సంఘటనగా అభివర్ణించారు.

తీర్మానంలో తనకు అప్పజెప్పిన బాధ్యతను నాము ఆమోదించామని శ్రీ నెహ్రూ ఏ. ఐ. సి. సి. సభ్యులకు చెప్పారు. తనపై అధికభారాన్ని మోపినారనీ, అయితే దానినెలా తప్పించుకోవాలో తనకు తెలియదనీ ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు.

పరిపాలన వ్యవస్థ, సంస్థ రెండూ పరస్పర సన్నిహితమైనవని నెహ్రూ పేర్కొన్నారు. "మనం ప్రభుత్వంలో ఉండటానికి" సంస్థ కావాలా కాదా మనీ, సంస్థ లేదా పరిపాలన వ్యవస్థ ప్రాధాన్యతను ఎక్కువ తగ్గించజాలరనీ ఆయన అన్నారు.

సంస్థాగతమైనదానిని ఇతోధికమైన కృషితో, సమర్థవంతంగా నిర్వహించవలసి ఉందన్నారు. ప్రభుత్వాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహించాలనీ నెహ్రూ అన్నారు. ముఖ్యంగా దేశం ఇటా, బయటా సమస్యలను యెదుర్కొంటున్నప్రస్తుతసమయంలో యెక్కువ సమర్థవంతంగా నడుపవలసి ఉందన్నారు.

పూర్తికాలం సంస్థాగతమయిన పని చేయడానికిగాను సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంత్రి పదవులను వదలిపెట్టాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ మొదటప్రతిపాదనచేశారు.

ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆప్రతిపాదనను బలపరచారు.

పలువురు వక్తలు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించిన అనంతరము కాంగ్రెస్ అధ్యక్షుడు ఓటింగ్ జరిపారు. సభ్యులు ఏకగ్రీవంగా దాన్ని ఆమోదించారు.

ఆ తర్వాత నెహ్రూ ప్రసంగిస్తూ, కొన్ని ప్రతిపక్షపార్టీలుఅవల బిస్తున్న బాధ్యతారాహిత్యమైన, అసభ్యమయిన వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

సరియైన ప్రతిపక్ష పార్టీ కొరత

నిశ్చితమైన కార్యక్రమంగల సమర్థవంతమైన ప్రతిపక్ష దేశములో ఇంకా ఏర్పడలేదనీ ప్రధాని అన్నారు.

దేశంలోని కొన్ని ధోరణులను ఫాసిజమ్, నాజిజమ్ పోకడలో ఉన్నాయని ప్రధాని నెహ్రూ వర్ణించారు. ఈ శక్తులను కాంగ్రెస్ ప్రశాంతంగా యెదుర్కొనవలసి ఉంది.

క్రమశిక్షణావశ్యకత

పార్టీలో క్రమశిక్షణావశ్యకత ఉందనీ "తెరవెనుక" వుండి కొందరు కాంగ్రెస్‌వారు ఆడే నాటకాల వల్ల సంస్థ దెబ్బతింటున్నదనీ ప్రధాని చెప్పారు.

చౌటుప్పల సమితిలో 3341 మంది గ్రామీణ రక్షణ దళంలో చేరిక

హైదరాబాదు, ఆగస్టు 10

చౌటుప్పల సమితిలో దాదాపు 3,341 మంది గ్రామరక్షణదళములో వాలంటీర్లుగానూ, లేబర్ బ్యాంక్సులోనూ చేరారు.

20 గ్రామాలలో చెరువులలోనుండి బురదనుతోడి వేశారు. 15 గ్రామాలలో బోళ్ళపెపకాన్ని ప్రారంభించారు. గ్రామవాలంటీర్లదళము 10 గ్రామాలలో గ్రంథాలయాలూ, వయోజన విద్యాకేంద్రాలూ నడుపటానికి తీర్మానించింది.

(ఎ. ఎస్. ఎస్.)

కాంగ్రెస్ ఎన్నికలకు ఆగస్ట్ 22 లోగా నామినేషన్‌లు దాఖలు

చేయాలని జాధవ్ వెల్లడి

హైద్రాబాదు, ఆగస్టు 10

జిల్లా కాంగ్రెస్ సంఘం, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఎన్నికలకు నామినేషన్‌లు దాఖలు చేయడానికి ఆఖరి రోజు ఆగస్టు 22వ తేదీ అని ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్ తెలిపారు.

ఆరోజున సాయంత్రం 8 గంటల వరకు నామినేషన్‌లు తీసుకోబడుతాయి. 23వ తేదీన స్క్రూటినీ జరుగుతుంది. ఎక్కడైనా పోలింగ్ జరుగవలసి ఉంటే ఆగస్టు 27నాడు జరుగుతుంది.

సరిహద్దులలో చైనా ప్రమాదం

రంగూన్ పత్రిక అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

రంగూన్ నుంచి ప్రచురించబడే "హంతవాడీ" అన్న దినపత్రికలో ఒక సంపాదకీయంలో యిలా వ్రాయబడింది: "మాస్కోలో జరిగిన అణు ఆయుధ పాటవ పరీక్షల నిషేధ ఒప్పందాన్ని మూడు ప్రపంచములూ ఆనందపరవశమైనవుడగా, భారత దేశపు భద్రతకు ప్రమాదముందన్న వార్తతో ఈ సంతోషమంతా మటుమాయమయ్యేట్లు కనిపిస్తున్నది.

"చైనా తిరిగి భారత దేశముపై దురాక్రమణ జరిపితే, యింతకుముందు కన్న పెద్ద పెట్టున యుద్ధము జరిగి ప్రపంచ శాంతికే భంగము కలుగవచ్చును.

"చైనా ఇంతకుముందు భారత దేశంపై జరిపిన దండయాత్ర వలన కలిగిన లాభ నష్టాలను పరిశీలిస్తే, భారత దేశానికి సైనికంగా ఓటమి కలిగినా ఆ దేశానికి అంతర్జాతీయ స్థాయిలో రాజకీయంగా ప్రతిష్ఠ పెరిగింది. భారత దేశము తన రక్షణలను పటిష్ఠము చేయగలిగింది. అయితే, రక్షణ ఖర్చు పెరగటంతో ఆర్థికంగా నష్టపోయింది. చైనాకు సంబంధించినంత వరకు సర్వతో ముఖంగా అది నష్టపోయిందని మనం చెప్పవచ్చును.

పెద్ద పెట్టున సైన్యాల కేంద్రీకరణ

భారత దేశం - చైనా సరిహద్దులలోనేగాక నేపాల్ - టిబెట్ సరిహద్దులలో గూడా చైనా సైన్యాలు కేంద్రీకరించబడుతున్నాయని వస్తున్న వార్తలను గురించి ముచ్చటిస్తూ "కానుపర్" అన్న దిన పత్రికలో ఒక వ్యాసరచయిత యిలా వ్రాశాడు: "నేపాల్ - టిబెట్ సరిహద్దుల్లోగూడా చైన్యాలు కేంద్రీకరించ బడుతున్నన్న వార్తలను యింతవరకు మన ప్రభుత్వం ఖండించకపోవటం అన్నది ముందు జరగబోయేదాన్ని సూచించగలదు.

చైనా తిరిగి ప్రయత్నించవచ్చు

టాంగనీకా (ఆఫ్రికా) లోని దారేసలాం నుంచి ప్రచురింపబడే "టాంగనీకా స్టాండర్డు" అన్న పత్రిక వ్రాధాన మంత్రి నెహ్రూ వెలిబుచ్చుతున్నభయ సందేహాలను గమనించాలనీ "చైనా ఒకమారు ఏం చేసిందో దాన్ని తిరిగి చేయటానికి అది ప్రయత్నించవచ్చు" అని వ్రాసింది. ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది: "భారత దేశాన్ని హెచ్చరించటం, ఆసియాలోని మిగతా దేశాలకు బలప్రయోగము వర్జించడమే చైనా కిందటేడు జరిపిన దౌర్జన్యం యొక్క ఉద్దేశము. భారత దేశాన్ని అగౌరవ పరచటానికి అది ఉద్దేశింపబడింది. అయితే దీనిలో చైనావారు పూర్తిగా విజయవంతులు కాలేక పోయారు. కారణం, చైనా సూచించిన యుద్ధ విరమణకు కృతజ్ఞతతో సమ్మతించి చైనా సూచించిన నిబంధన ప్రకారం చర్చలు జరపటానికి శ్రీ నెహ్రూ, భారత ప్రజలు సుతరామూ ఒప్పుకోలేదు" ఇక ముందు చైనావారి వ్యూహం ఏ విధంగా ఉండబోయేదీ ఊహిస్తూ ఆ పత్రిక యిలా వ్రాసింది. "చైనావారు ఏమి చేసేదీ ఊహించ వచ్చును. కిందటి అక్టోబర్‌లో కంటే భారతీయులు యిప్పుడు బాగా సన్నద్ధులై వుంటారు. పెకింగ్ పెద్దపెట్టున దండయాత్ర జరపకపోవచ్చును. అయితే సరిహద్దులలో పెద్దగా ఉద్ధృత స్థితిని యేర్పరచినట్టం కలిగించ వచ్చు. భారత దేశం, పాకిస్తాన్ తగాదా పడుతుంటే వెనకవుండి చూస్తూ వుండవచ్చు.

రాష్ట్రములో సాలీనా 350 కోట్ల రూ. విలువగల సరుకు ఉత్పన్నమవుతున్నదనీ దానిలో 150 కోట్ల రూ. విలువగల సరుకు వివిధ మార్కెటు కేంద్రాలద్వారా అమ్మకం చేయబడుతుందనీ మంత్రితెప్పారు. వ్యవసాయదారులు తగిన ధరలను పొందునట్లుగా చూడవలసినదని మార్కెటు కమిటీ అధ్యక్షుని కోరారు.

భువనగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. లక్ష్మారెడ్డి ఈ సమావేశం ప్రప్రథమమైనదనీ, ఇతః పూర్వం ఈ రకపు సమావేశమెక్కడా జరగలేదనీ, పేర్కొన్నారు.

1930 లో అమలులోకి వచ్చిన మార్కెట్ అక్టు చాలామట్టుకు సవరింపవలసిన అవసరం ఉన్నదని శ్రీ లక్ష్మారెడ్డి సూచించారు.

మార్కెటింగ్ డైరెక్టరేటులో ప్రత్యేక ఇన్‌స్పెక్షను శాఖ ఒకటి ఏర్పరచాలనీ, తద్వారా పనులు అతిత్వరితముగా జరిగే వీలున్నదనీ చెప్పారు. కమిటీ కాలాన్నికూడా రెండేండ్ల నుండి మూడేండ్లకు మార్చాలని సలహానిచ్చారు. శ్రీ లక్ష్మారెడ్డి మార్కెటింగ్ సంస్థద్వారా ఒక మాస పత్రిక ప్రచురించబడవలసిన అవసరాన్ని గురించి చెప్పారు.

మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షోపన్యాసంలో 247 మార్కెటింగ్ సెంటర్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయనీ, వానిలో 87 సెంటర్లు క్రమబద్ధం చేయబడ్డవనీ వివరించారు.

శ్రీ కె. నాగేంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.

[ఎ. ఎస్. ఎస్.]

ఎవరు రాజీనామా ఇవ్వాలో త్వరలో నిర్ణయం

తిరిగి 20వతేదీన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరయిన రాష్ట్రాల ముఖ్యమంత్రులంతా ప్రధాని నెహ్రూకు తమ రాజీనామాల అందచేయడానికి అంగీకరించారు.

వీరిలో ఎవరి రాజీనామాల అంగీకరించాలో ఎవర్ని అధికారములో యథాతథంగా ఉండమని కోరాలో ప్రధాని తర్వాత ఆలోచిస్తారు.

ప్రధాని నెహ్రూతో నేడు గంటసేపు సమావేశమైన ముఖ్యమంత్రులంతా తమ రాజీనామా వ్యవహారాల త్వరగా తేల్చమని కోరారు.

కాంగ్రెసు కార్యవర్గసమావేశానికి హాజరుకాని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పి. సి. సేన్, అస్సాం ముఖ్యమంత్రి బి. పి. చాలిహాలలో శ్రీ సేన్ టెలిగ్రామ్ ద్వారా తమ రాజీనామా సంసిద్ధతను ప్రధానికి తెలియచేశారు.

ముఖ్యమంత్రులు ప్రధాని నెహ్రూతో సమావేశమైన పిమ్మట జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము ఎ.ఐ.సి.సి. ఈ తీర్మానాన్ని ఆమోదించడంవల్ల ఏర్పడు పరిణామాల సరిశీలించింది. 1. కాంగ్రెస్ సంస్థలో తేదగు సంస్కరణలగూర్చి, 2. కాంగ్రెస్‌వాదులు చేసిన వివిధ ఆరోపణలగూర్చి 3. కాంగ్రెస్‌వాదులు నిధుల సేకరణకయి నిబంధనల రూపొందించుటకు మూడు కమిటీల వేయ నిర్ణయించింది.

కాంగ్రెస్ పార్టీకయి పూర్తికాలాన్ని ఇచ్చువారికి స్థానం లభించే విధముగా కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పునర్నిర్మాణానికిగూడా కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రుల రాజీనామాల ప్రధాని పరిశీలించిన పిమ్మట పైమూడు కమిటీల ఏర్పాటు జరుగగలదు.

ఆగస్టు 20 వ తేదీన కాంగ్రెసు కార్యవర్గం తిరిగి సమావేశమవుతుంది.

రష్యాలో 12 వేల మంది విదేశీ విద్యార్థులు

మాస్కో, ఆగస్టు 10

సోవియట్ దేశములోని 200 విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పన్నెండువేల మంది విదేశ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.

ఈ విద్యార్థులలో రమారమి 1,500 మంది మహిళలు. ఈ విద్యార్థులలో ఈ ఏడు, 8 వందల మంది తమ విద్యా శిక్షణను పూర్తిచేసుకొని స్వదేశాలకు తిరిగి వెళ్ళబోతున్నారు.

ఆర్మూర్ మున్సిపల్ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం?

నిజామాబాదు, ఆగస్టు 10

నేటి ఉదయము 11 గంటలకు ఆర్మూరు మున్సిపాలిటీ సమావేశము తహసిల్దారు కె. వి. గోపాలన్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశములో మున్సిపాలిటీ చైర్‌మెన్ శ్రీ దేవీదాస్ శర్మపై ఏడుగురు సభ్యులు శ్రీ ముక్కా హన్మంతరావు నాయకత్వంలో ప్రవేశపెట్టిన తీర్మానము చర్చింపబడినది. ఆర్మూరు మున్సిపాలిటీ మొత్తం సభ్యుల సంఖ్య 15. ఈ తీర్మానం ఓటుకుపెట్టగా వీగిపోయిన దని తెలుస్తున్నది.

అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీముస్లింలవెళ్లగొట్టాలి

ప్రభుత్వానికి భారతీయ జనసంఘం అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారత దేశములోకి అక్రమముగా వచ్చిన పాకిస్తానీ ముస్లింలందర్ని వెళ్ళగొట్టాలని భారతీయ జనసంఘం నేడొక తీర్మానములో కోరింది.

భారత భూభాగాన్ని కాలేయాలనే దీర్ఘకాలిక పథకాన్ని అనుసరించి గడచిన కొన్నిసంవత్సరాలలో అస్సాంలో పదిలక్షల పాకిస్తానీ ముస్లిములు ప్రత్యేకరాలో రెండున్నర లక్షలమంది పాకిస్తానీ ముస్లింలు ప్రవేశించారని నివేదికర్ని వెళ్ళగొట్టాలని ఈతీర్మానములో కోరబడినది.

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దురక్షణ బాధ్యతను కేంద్రము నేరుగా తీసుకోవాలని కోరుతూ అనుమానాస్పదమైన ప్రజల సరిహద్దు ప్రాంతాలనుండి వెళ్ళగొట్టాలని భారతీయ జనసంఘము కోరింది. పాకిస్తానీముస్లిముల అక్రమ ప్రవేశానికి తోడ్పడుతున్న వారిని శిక్షించాలని గూడా ఈ సంఘము అభ్యర్థించింది.

పాకిస్తాన్ నుండి వెళ్ళగొట్టబడుతున్న హిందువుల పునరావాసానికై పాకిస్తాన్ నుండి భూభాగాన్ని కోరాలని గూడా భారతీయ జనసంఘము ప్రభుత్వాన్ని కోరింది. .....

ఇండియాకు యు. ఎస్. గోధుమ

వాషింగ్‌టన్, ఆగస్టు 10

యునైటెడ్ స్టేట్స్ నుండి 62369 వేల డాలర్ల విలువగల గోధుమ ధాన్యాన్ని భారత దేశం కొనే రుకు విలుగా పి. ఎల్. 480 ఒప్పందం కింద అధికారం ఇవ్వబడినది. ఈ గోధుమ 1963 ఆగస్టు 16 నుండి 1964 జనవరి 31 లోగా ఇండియాకు రవాణా చేయబడుతుంది.

సిరియా సందర్శనకు ఇరాక్ అధ్యక్షుడు అరీఫ్ వాగ్దానము

డమాస్కస్, ఆగస్టు 10

సిరియా సందర్శించడానికి ఇరాక్ అధ్యక్షుడు అబ్దుల్ సలామ్ అరీఫ్ వాగ్దానం చేశారని ఇక్కడ విడుదల అయిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొనబడినది;

ఇరాక్ రాజధానిలో ఉన్నతశ్రేణిలో రహస్యచర్చలు" జరిపి సిరియా ప్రధానమంత్రి శ్రీ సల్లాఉద్దీన్ బీతర్ నిన్న ఇక్కడికి తిరిగివచ్చిన అనంతరం పై ప్రకటన జారీచేయబడినది.

ఈజిప్టు, అల్జీరియా, యెమెన్ విప్లవోద్యమాలతో తమ సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి ఈ ఉభయ దేశాలుఅంగీకరించాయనీతెలుస్తున్నది

మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందంపట్ల ఈ ఉభయదేశాలు హర్షాన్ని వ్యక్తపరిచాయి. ....—

ఆగస్టు 15న కవయిత్రుల గోష్ఠి

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రము, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలలో భాగముగా హిందీ, ఉర్దూ కవయిత్రుల గోష్ఠినొకదాన్ని ఏర్పాటు చేస్తుంది. 1963 ఆగస్టు 11 ఆదివారం సాయంత్రము 6-30గంటలకు ఆకాశవాణి ఆడిటోరియంలో ప్రత్యేకముగా ఆహ్వానించబడిన ప్రేక్షకుల ఎదుట ఈ గోష్ఠి జరుగుతుంది. శ్రీమతి సుమిత్రకుమారి సిన్హా, శ్రీమతి రామ్‌సింగ్, శ్రీమతి కీర్తి చౌదరి, శ్రీమతి జకియ సుల్తానా, శ్రీమతి ముంతాజ్ మీర్జా, శ్రీమతి సయీదా ఫర్హాత్ మొదలైన ప్రఖ్యాతి వహించిన కవయిత్రులు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

కాంగ్రెస్ సంస్థాగత వ్యూహాన్ని వివరిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారతదేశ ప్రజలలోని పేదవర్గాలు బలహీనవర్గాలకూ కనీస జీవన వ్యయ ప్రమాణ సౌకర్యాలు కల్పించజాలకపోతే దేశంలోని క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థ అమలుజరిగి ప్రయోజనంలేదని ప్రణాళికా రచనా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ స్థానిక రోటరీ క్లబ్బు సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

మన జనాభాలో నూటికి 60 మంది కుటుంబానికి నెలకు కనీస అవసరమైన 100 రూపాయలు కూడ ఆర్జించలేని స్థితిలో వున్నదనీ, చతుర్థ ప్రణాళిక రూపొందించేటప్పుడు జాతీయాదాయాన్ని మాత్రం పెంపొందించడం లక్ష్యం కారాదనీ, దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరలతోపాటు ప్రజలందరికీ కనీస జీవన ప్రమాణ సౌకర్యాలు కల్పించేట్లు చూడాలనీ ఆయన అన్నారు.

చతుర్థప్రణాళిక ప్రాతిపదిక లక్ష్యాలు, వ్యూహం మొదలైన వాటిని గురించి ప్రణాళికా సంఘం అప్పుడే ప్రాథమిక చర్చలు ప్రారంభించినదనీ ప్లానింగ్ యొక్క సామాజిక దృక్పథానికి వచ్చే ఐదు, పదేళ్ళలో అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని కూడా ఆయన తెలిపారు.

ప్రజలలోని క్రుంగిపోయిన వర్గాలకు కనీసస్థాయి ఆదాయం లభించేట్లు చేయడానికి అవసరమైన సాధన సంపత్తిని సమీకరించడానికి అత్యవసరం కాని వాటిపై ఖర్చు బాగా తగ్గించాలనీ, గొప్పవారు పేదవారి మధ్యగల వ్యత్యాసాన్ని తొలగించకపోతే సోషలిస్టు ప్రజాస్వామ్య సిద్ధాంతాలతో ప్రణాళికలు రూపొందించడంలో అర్థం లేదన్నారు. సుఖజీవితం గడపడానికి ప్రతిపౌరుడికీ కనీసమైన అవకాశాలు కల్పించే సాంఘిక వ్యవస్థ వుంటేనే సమర్థమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లగలదన్నారు.

చైనా జరిపిన దురాక్రమణ, మన రక్షణకృషులను గురించి ప్రస్తావిస్తూ, ఆధునిక యుద్ధాలు సరిహద్దులకు మాత్రమే పరిమితంకావనీ, ప్రజల హృదయాలలోనూ, మనస్సులలోనూ సాంఘిక, ఆర్థిక రంగాలలోనూ ఆ పోరాట ప్రభావంపుంటుందనీ, భారత దేశంలోని ఆర్థిక సాంఘిక రంగాలలో తీవ్రమైన మార్పులు తీసుకురావడము అత్యవసరమనీ, దేశంలో సోషలిస్టు సాంఘికవ్యవస్థను స్థాపించడానికి మన ప్రజాస్వామిక ఆశయాలనూ, సోషలిస్టు ఆశయాలనూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

(చివరిపేజీ చూడుడు.)

భువనగిరిలో మార్కెట్ కమిటీల ప్రథమ సమావేశ ప్రారంభం

నల్లగొండ, ఆగస్టు 10

రాష్ట్రవ్యవసాయశాఖా మంత్రి శ్రీ. ఎ. బలరామరెడ్డి ఆగస్టు 8వ తేదీన భువనగిరిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ మార్కెట్ కమిటీ అధ్యక్షుల మొదటి సమావేశాన్ని ప్రారంభించారు.

మార్కెటింగ్‌శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్బారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవంలో శ్రీ బలరామరెడ్డి మార్కెట్‌కమిటీల సమాగమైన బిల్లు రానున్న అసెంబ్లీ సెషన్‌లో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఈ సమావేశం సరియైన సమయంలో ఏర్పాటైనందుకు మంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు. కమిటీ బిల్లును పరిశీలించి, చేయవలసిన సవరణలను సూచించవలసిందిగా ప్రతినిధులను కోరినారు.

చేపలు, కూరగాయలతో సహా మొత్తం 55 వ్యాపార సరుకులు ఈ బిల్లుకిందికి రాగలవని చెప్పారు.

సెంట్రల్ జైలులో అంబర్ చరఖా కేంద్రం

హైద్రాబాద్, ఆగస్టు 10

నేటి ఉదయము ఇక్కడి సెంట్రల్ జైలులో అంబర్ చరఖా కేంద్రము (అంబరు పరిశ్రమాలయము) ఒకటి ప్రారంభింపబడింది. ఖాదీ, గ్రామ పరిశ్రమల సంఘానికి పూర్వము అధ్యక్షులుగా ఉన్న శ్రీ వి. ఎల్. మెహతా దీనిని ప్రారంభించారు.

40 మంది నేరస్థులు ఆడవారు, చరఖా శిక్షణ పొందనున్నవారు, సమావేశములో ఉన్నారు ఈ కేంద్రము ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డువారి ఆధ్వర్యములో నిర్వహింపబడుతుంది.

దీనిలో మాట్లాడుతూ శ్రీ మెహతా చరఖా యొక్క పవిత్రతనీ, ప్రాముఖ్యాన్నీ వివరించారు. గాంధీజీ స్వాతంత్ర్యాన్ని చరఖాద్వారానే సాధిస్తానని ప్రతిజ్ఞ చేసినట్లు వక్కాణించారు సమావేశములో ఉన్న స్త్రీలను ఆపరిశ్రమను మనగా స్వీకరించమని ఉద్బోధించడమేకాక దానివల్ల వారికి ఆత్మ సంస్కారము కూడా కలుగుతుందని చెప్పారు.

ఈ పరిశ్రమలో రోజూ 1-25 రూ. నుండి 1-50 రూ. వరకు సంపాదించవచ్చునీ, ఆడబ్బు వారు జైలునుండి విడుదల అయిన అన తరము ఎంతో ఉపయోగకారి కాగలదనీ చెప్పారు.

జైలు అధికారులు ఈపథకం విజయానికి సంపూర్ణముగా సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు.

ఈసభకు ఖాదీబోర్డు కార్యదర్శి శ్రీ పండిత్ నరేంద్రజీ అధ్యక్షత వహించారు.

ఇండియాలో సింహళ హైకమీషనర్‌గా అమేరసింఘి నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఇండియాలో సింహళం హైకమీషనరుగా శ్రీహామిల్టన్ షిర్లీ అమేరసింఘినియామించబడ్డారు. ఈయన వయస్సు 50 సంవత్సరాలు. 1937లో సింహళం సివిల్ సర్వీస్‌లో చేరినారు. పెక్కు పదవులను నిర్వహించారు.

1957లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి హాజరైన సింహళ దేశ ప్రతినిధి వర్గంలో ఈయన సభ్యుడుగా ఉండినారు.

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం ★ పరిమితమైన స్టాకు

10 శాతం నుంచి 25 శాతం వరకు

* ఆగస్టు 15వ తేదివరకు మాత్రమే *

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరంపట్టు చీరలు, గద్వాల, వరయూరు, సేలం, మధుర, కోయంబత్తూరు మొదలగు అన్ని విధముల చేనేత చీరలపై

బెజుగం వెంకయ్య (B. Venkiah)

రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ :: ఫోన్: 72848.

సెంట్రల్ రైల్వే
సికింద్రాబాద్ - కాజీపేట
వాచ్ డబ్లింగ్

టెండర్ నోటీసు

1. సికిందరాబాద్
2. లాలాగూడా
3. (ఎ) మౌలాలి (బి) చర్లపల్లి
4. (ఎ) ఘటకేసర్ (బి) బీబీనగర్
5. (ఎ) భువనగిరి (బి) వంగపల్లి
6. (ఎ) ఆలేరు (బి) పెంబర్తి
7. (ఎ) పెండ్యాల (బి) కాజీపేట

టైప్ 1 (ఎం), టైప్ 1, టైప్ 2 రకాల క్వార్టర్ల నిర్మాణం

ఒక్కొక్క టెండరు విలువ రు. 2.

పైన పేర్కొనబడిన పనుల కై టెండర్లను సికిందరాబాద్, సెంట్రల్ రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) కార్యాలయం నుండి 19-8-68 నాడు మధ్యాహ్నం ఒంటి గంట లోపుగా సికిందరాబాద్ లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) కార్యాలయానికి అందజేయబడవలెను.

మల్టి కాంప్లెక్స్
ఇంజక్షను

పరమల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,
నామ కరణము, 10 మి.లి. వయలు రు. 8-50 పోస్టేజి రు. 1-25
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2.

అంజలిలో చూడండి
నేడు
ఉ॥ 10-30 గం.
ప్రత్యేక ఆటలు:
భలేరాముడు
(తెలుగు) కొత్త పింటు
తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి.
ప్రవేశరుసుము: 0-40, 0-80, 1-20, 1-60.

14 వ వారం
కుటుంబములకు హాస్యాన్నిచేయు ఉత్తమ చిత్రం.
వాసు ఫిలిమ్స్ (మద్రాసు)
భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాషిణి.
దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.
రాయల్ - హైదరాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

20 వారం
బసంత్ సినిమా
లవకుశ
ఎన్.టి.ఆర్. సరోజాదేవి
ఎన్.టి.ఆర్. ఎ.నాగేశ్వరరావు
ఎన్.టి.ఆర్. సి.హెచ్.నారాయణరావు
ఎన్.టి.ఆర్. ఎ.వి.సుబ్బారావు
ఎన్.టి.ఆర్. పి.భానుమతి
ఎన్.టి.ఆర్. కృష్ణకుమారి
ఎన్.టి.ఆర్. రేలంగి
ఎన్.టి.ఆర్. రమణారెడ్డి
ఎన్.టి.ఆర్. నిడుమర్రు వెంకటకృష్ణారావు
ఎన్.టి.ఆర్. పద్మనాభం
ఎన్.టి.ఆర్. సూర్యకాంతం
ఎన్.టి.ఆర్. రాజబాబు
ఎన్.టి.ఆర్. బేబీ రోజారమణి
ఎన్.టి.ఆర్. బేబీ సంధ్యారాణి
ఎన్.టి.ఆర్. బేబీ శ్రీదేవి
ఎన్.టి.ఆర్. బేబీ కుమారి
ఎన్.టి.ఆర్. బేబీ సుశీల
ఎన్.టి.ఆర్. బేబీ సరోజిని
ఎన్.టి.ఆర్. బేబీ కాంతారావు
ఎన్.టి.ఆర్. బేబీ రాజేశ్వరి
ఎన్.టి.ఆర్. బేబీ రాధ
ఎన్.టి.ఆర్. బేబీ రాధిక
ఎన్.టి.ఆర్. బేబీ రాజ్యలక్ష్మి
ఎన్.టి.ఆర్. బేబీ సుధారాణి
ఎన్.టి.ఆర్. బేబీ సుధ
ఎన్.టి.ఆర్. బేబీ సుధారాణి
ఎన్.టి.ఆర్. బేబీ సుధారాణి
ఎన్.టి.ఆర్. బేబీ సుధారాణి

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

కాంట్రాక్టుల వార్షికసెలక్షన్‌కై 21-8-1963 పగలు 1 గంట వరకు నిర్ణీతఫారములలో టెండర్లు కోరబడుచున్నవి.

1. రిపేర్లు నిర్వహణ మరియు కొత్తపనులు రు. 50,000 వరకు.
2. ఇటుక్ ఒక్క ప్రతిపాదనకు రు. 5 లేలకు మించకుండా సామగ్రి సరఫరా చేయుట.

1-10-1963 నుండి 30-9-64 మరియు ప్రత్యామ్నాయముగా 1-10-1963 నుండి 30-9-64 వరకు రిగువ తోస్తకై.

	బంధాలనిని విలువ (ఒక సంవత్సరానికి)		సరఫరాచేసే సామగ్రి విలువ (ఒక సంవత్సరానికి)	ఎర్నెస్టు మనీ
1. లాలాగూడా నుండి కాజీపేటవరకు సికింద్రాబాద్ (విడింగు) మీనహాయించి.	రు. 6,00,000/-	రు. 12,000/-	రు. 50,000/-	రు. 1,200/-
2. సికింద్రాబాద్ నుండి హైదరాబాద్ (బి జి.)	రు. 3,00,000/-	రు. 7,500/-	రు. 25,000/-	రు. 700/-

సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ సికింద్రాబాద్, మరి 20-8-1963 తేదీ పగలు ఒంటి గంటలోగా ఒక్కొక్కటి రు. 2 విలువగల కొందరు ఫారములు పొందియు ఈ కాంట్రాక్టులకు సంబంధించిన మిగతా వివరముల పొందవచ్చును.

వసంతకుసుమాకరము
అతిమూత్రము,మధుమేహమునిహరించిమంచి బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నరములపటుత్వము బలము సంతోషముకలిగించును.
సువర్ణక్రవ్యాదరసము
అగ్నిమాంద్యము అజీర్తిపోగొట్టును.
శాస్త్రీయమైన ఆయుర్వేద దోషధములు లభించును
శ్రీభుజంగరాజ్వైద్యశాల
తాళ్లచెరువు(పోస్టు)కూచివగోదావరిజిల్లా.

4వ సంయుక్త వారం

కోతియే అలోధి గుప్పించి లంఘించి స్వామికి సీతమ్మ జాడ తెలిపె
కోతియే లంకలో కోటకొమ్ముల గాల్చి పౌలస్త్యు గర్వమ్ము భంగపరచె
కోతియే ఆవతీల సేతుబంధనజేసి ఉగ్రరాక్షసకోటి నుక్కడంచె
కోతియే సంజీవి కొనివెచ్చి నిశిరాతి లక్ష్మణు ప్రాణాల రక్షజేసె
అట్టి యీ కోతియే పరబ్రహ్మ నీదు దర్పణంబిప కనుగ ధారియయ్యె
కోతి కొమ్మచ్చి గాదురా గుర్తెరిల్చు, ప్రాలగండము నీవి.

విష్ణు మాయ లో చూడండి.



తా॥ కృష్ణకుమారి, జానకి, కాంతారావు, రాజనాల, రమణారావు, మిక్కిలినేని, సత్యనారాయణ.

దర్శకత్వం: నమ్మాళ్వార్. సంగీతం: మల్లేశ్వరరావు.

పాలస్ అలంకార్ మార్తండేయ
హైదరాబాద్ సికింద్రాబాద్. వరంగల్.

అన్ని థియేటర్లలో ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.
ఆటల సమయంలో అడ్వాన్స్ బుకింగ్.
—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

26 వ వారం!

పుష్ప పిక్చర్స్

తాజ్ మహల్ (ఈస్ట్‌మన్ కలర్)

ప్రభాత్- హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30. —విజయ రిలీజ్.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

11-8-1963 ఆదివారమునుంచి 17-8 1963 శనివారము వరకు

గ్రహగతి: మిథునములో రాహువు- కర్కాటకములో శుక్రుడు 16 వరకు రవి- సింహములో బుధుడు 17 నుంచి రవి-కన్యలో కుజుడు- ధనుస్సులో కేతువు- మకరములో శని- మీనములో గురుడు- మేష, వృషభ, మిథున, కర్కాటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈ వారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, వైరము, దరిదాపు, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16వరకు లాభము 17 నుంచి చిత్తచాంచల్యము. 15, 16 తేదీలు మంచివి. అశ్విని - నూతన వ్యాపార ప్రయత్నము. 17 బంధు దర్శనము సుఖభోజనము. ఇష్టమిత్రగోష్ఠి కామచిత 16 బంధుదర్శనము ధనలాభము. 17 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము. భరణి- యత్న కార్యదీక్ష. 12 బంధుదర్శనము సత్పురుష సహవాసము. 13 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ 17 బంధుదర్శనము మతిమంపు. ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము. కృత్తిక- యత్నీకృత కార్యసాధనము. 13 బంధు దర్శనము, వ్యర్థముగా తిరుగుట. ఇష్టమిత్రగోష్ఠి. మధుర పదార్థ భక్షణము 17 బంధుదర్శనము శత్రుగోష్ఠి.

వృషభం;

కృత్తిక 2, 3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2, పాదములు

ఈవారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, వైరము, దరిదాపు, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16వరకు లాభము 17 నుంచి చిత్తచాంచల్యము. 15, 16 తేదీలు మంచివి. రోహిణి - నూతన వ్యాపార ప్రయత్నము. 17 బంధు దర్శనము సుఖభోజనము. ఇష్టమిత్రగోష్ఠి కామచిత 16 బంధుదర్శనము ధనలాభము. 17 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము. మృగశిర - ప్రయత్నముతో కార్యసాధనము. 14 బంధు దర్శనము భోజనము వల్ల నీరసము. ఇష్టమిత్రగోష్ఠి అతినిద్ర.

మిథునం;

మృగశిర 3, 4 పాదములు,
ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. అదృష్టము కలసివస్తుంది. కాని శత్రుభీతి, ధన నాశము, ఇనుమడించిన భీతి, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమౌతవి. 16 వరకు ముప్పిరిగొన్న భీతి 17 నుంచి సంపద. ఆర్ద్ర- ఆకస్మిక ధన వ్యయము. 14 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ 15 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము. పునర్వసు - ఆప్త బంధు వైషమ్యము. 11 ఇష్టమిత్ర గోష్ఠి వింత వార్తలను వినుట. 15 బంధు దర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్ర గోష్ఠి ప్రయాణ తొందర.

కర్కాటకం;

పునర్వసు 4 వ పాదము,
పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది, సంతానయోగ చిహ్నములు మేలుగా ఉంటవి. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది, కాని దండగలు, హాని సంప్రాప్తమవుతవి. 16 వరకు చలనము, 17 నుంచి భీతి. 11, 12 తేదీలు మంచివి. పుష్యమి - ప్రాణమిత్ర వైషమ్యము. 11 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్ర గోష్ఠి అరణ్య వస్తు ప్రాప్తి. 15 బంధు దర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. 16 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ. ఆశ్లేష - ధనవిషయమై ప్రయత్నము. 11 బంధు దర్శనము ధనవిషయమయి ప్రయత్నము. 12 ఇష్ట మిత్ర గోష్ఠి అన్య సహాయాపేక్ష. 16 బంధు దర్శనము జ్యోతిషవిద్యా ప్రసంగము ఇష్టమిత్ర గోష్ఠి నిర్మల మనస్సు.

సింహం;

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము, లాభము ఎడతెగకుండా ఉంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని క్లేశము విడువని వ్యయము, హాని, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి. 13 వరకు ఇనుమడించిన వ్యయము 17నుంచి చలనము. 13, 14 తేదీలు మంచివి. మఘ- రాజకీయ వ్యవహార జయము. 12 బంధు దర్శనము రాజజన సల్లాపము, ఇష్టమిత్రగోష్ఠి మనఃకాఠిన్యము 16 బంధు దర్శనము నాటకములు సినిమాలు చూచుట 17 ఇష్టమిత్ర గోష్ఠి చిత్రవస్త్రధారణ. పుబ్బ- రాజకీయ వ్యవహార జయము. 12 బంధు దర్శనము శాస్త్ర ప్రసంగము 13 ఇష్టమిత్ర గోష్ఠి స్వకార్యానుకూల్యము, 17 బంధుదర్శనము, అన్యస్థల నివాసము ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛా విహారము ఉత్తర- మిత్రజన సహాయము. 13 బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 17 బంధుదర్శనము నాట్యదర్శనము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1, 2 పాదములు

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతోఅంతమవుతుంది. ఆరోగ్యప్రదమయిన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము కూడా ఉంటూ ఉంటుంది. హాని భేదము, విరోధము, పీడ సంప్రాప్త మవుతవి. 16 వరకు ఇనుమడించిన ఆరోగ్యము 17 నుంచి వ్యయము, 15, 16 తేదీలు మంచివి. హస్త- సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 13 బంధు దర్శనము అప్రియ వార్తా శ్రవణము, 14 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. చిత్త- మిత్రజన సల్లాపము 14 బంధు దర్శనము చంచలమనస్సు, ఇష్టమిత్ర గోష్ఠి తొందరమాటలు.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,
విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము, ఇనుమడించిన సంతాపము, అవమానము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16 వరకు జయము 17 నుంచి ఆరోగ్యము. 11, 12, 17 తేదీలు మంచివి. స్వాతి- వంచకులైన మిత్రులవల్ల మోసము, 14 బంధు దర్శనము పుణ్యకథా శ్రవణము. 15 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము, విశాఖ- విచిత్ర వస్తులాభము. 11 ఇష్టమిత్ర గోష్ఠి ఘనకార్య ప్రయత్నము, 15 బంధుదర్శనము దేవతాభక్తి ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము,
అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. శత్రువులు నశించి పోతారు. సంపద ఇనుమడించి యుంటుంది. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని పొరపాట్లు ఉంటూ ఉంటవి. 16 వరకు దరిద్రదశ 17 నుంచి ఇనుమడించిన జయము. 11, 12, 13, 14 తేదీలు మంచివి. అనూరాధ- రాజకీయ వ్యవహారభీతి, 11 బంధుదర్శనము ధనప్రాప్తి ఇష్టమిత్రగోష్ఠి శౌర్యము 15 బంధు దర్శనము సత్కథాశ్రవణము, 16 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము జ్యేష్ఠ- రాజకీయ వ్యవహారాటంకము, 11 బంధుదర్శనము ధనలబ్ధి, 12 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము, 16 బంధుదర్శనము వర్తకజన స్నేహము ఇష్టమిత్ర గోష్ఠి స్త్రీ సల్లాపము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఈ రాశికి ఒక్కగ్రహమూ బాగాలేదు. హాని, ధననాశము, కార్యవిఘ్నములు విడువని వ్యయము, త్రిగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 16 వరకు అనారోగ్యము 17 నుంచి దరిద్రదశ, 13, 14, 15, 16 తేదీలు మంచివి. మూల- మిత్రజనవశ కార్యానుకూల్యము 12 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 16 బంధు దర్శనము ధనలాభము. 17 ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి, పూర్వాషాఢ- ఆకస్మిక రాజసన్మానము, 12 బంధు దర్శనము వేదవిద్యా ప్రసంగములు. 13 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 17 బంధుదర్శనము సంగీత సరస సల్లాపములు, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము, ఉత్తరాషాఢ- వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 13 బంధు దర్శనము అన్యకులజులతో పరిచయము, ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 17బంధు దర్శనము. పుణ్యపురుష సందర్శనము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమయిన కాలము. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని ఇనుమడించిన క్లేశము, అనారోగ్యము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 15, 16, 17 తేదీలు మంచివి. శ్రవణం- స్వాధికారాభివృద్ధి 13 బంధుదర్శనము అధిక వ్యయము 14 ఇష్టమిత్ర గోష్ఠి కలసివచ్చినపని చెకుట, ధనిష్ఠ- స్వప్రజ్ఞా కార్యాలోచనము 14 బంధు దర్శనము సాధుజన సందర్శనము ఇష్టమిత్రగోష్ఠి పృథాశ్రమ.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం,
పూర్వాభాద్ర, 1. 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము, సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని క్లేశము, హాని, భీతి, శోకము వ్యసనసంప్రాప్త మవుతవి. 16 వరకు శత్రునాశము 17నుంచిఅనారోగ్యము 11, 12, 17 తేదీలు మంచివి. శతభిషం - కారణ శత్రుత్వము 14 బంధుదర్శనము శరీరశ్రమ 15 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శుభపూర్వాభాద్ర- కించిద్ధన లాభము. 11 ఇష్టమిత్రగోష్ఠి అలసట 15 బంధు దర్శనము దూర వార్తా శ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యయముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది. సుఖప్రదమయిన కాలము, లాభము ఎడతెగకుండా ఉంటుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. కాని తిప్పట, ద్విగుణీకృత కలహము సంప్రాప్తమవుతవి. 16 వరకు చిత్తచాంచల్యము 17నుంచి శత్రునాశము 13, 14 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- యత్నీకృత కార్యాలస్యము. 11 బంధు దర్శనము ధననిక్కచ్చి. ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము, 15 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. 16 ఇష్ట మిత్రగోష్ఠి ఉల్లాసము, రేవతి- కార్యవిక్రయ మూలక ధనలాభము. 11 బంధు దర్శనము రాజవార్తా ప్రసంగములు 12 ఇష్టమిత్రగోష్ఠి తొందర పనులు 16 బంధుదర్శనము లాభకారులకు మనుష్యులతోమాట్లాడుట ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము.



హైదరాబాద్-ఎ

సోమవారం ఆగస్టు 12

405.4 మీ (740 కిలోసైకి)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగ కదంబ కార్యక్రమము, 7-30 తరంగములు; అష్టపదులుబృందగానం, 8-00 అం-వా,9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రామవరపు సుబ్బారావు వీణ, 1-30 ఫిల్మ్ సంగీతం: 1-40 హిం-వా, 1-50 తె-వా,2-00 లాలి శ్రీకృష్ణయ్య సంగీత రూపకం, 2-30 స్వరతరంగిణి సంగీతమాగజైన్ కార్యక్రమము క్షేత్రయ్యపై సమర్పణ: సత్య. సంపాదకీయం క్షేత్రయ్య పదాలు ప్రసంగం కరుణశ్రీ సంగీత రచనగా పదములు ప్రసంగం సంధ్యావందనం శ్రీనివాసరావు పఠాభినయం: అన్నాబత్తుల వెంకటరత్నం క్షేత్రయ్య పదాలు పూచిపూడి శైలిలో ప్రసంగించు తాకృష్ణమూర్తి, 3-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30మువ్వగోపాల సంగీత రూపకము రచన: కాటూరి వెంకటేశ్వరరావు 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-40 టి బృంద, టి.ముక్తపదములు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భారత్-చైనాభూతం, 9-30 క్షేత్రయ్య: ఢిల్లీ నుండి రిలే, 10-00 భక్తిరంజని, 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ

857.1 మీ (840 కిలోసైకి)

ఉ॥ 6-30 సుప్రోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగ కదంబ కార్యక్రమము, 7-30 తరంగములు; అష్టపదులుబృందగానం, 8-00 అం-వా,9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రామవరపు సుబ్బారావు వీణ, 1-30 ఫిల్మ్ సంగీతం: 1-40 హిం-వా, 1-50 తె-వా,2-00 లాలి శ్రీకృష్ణయ్య సంగీత రూపకం, 2-30 స్వరతరంగిణి సంగీతమాగజైన్ కార్యక్రమము క్షేత్రయ్యపై సమర్పణ: సత్య. సంపాదకీయం క్షేత్రయ్య పదాలు ప్రసంగం కరుణశ్రీ సంగీత రచనగా పదములు ప్రసంగం సంధ్యావందనం శ్రీనివాసరావు పఠాభినయం: అన్నాబత్తుల వెంకటరత్నం క్షేత్రయ్య పదాలు పూచిపూడి శైలిలో ప్రసంగించు తాకృష్ణమూర్తి, 3-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30మువ్వగోపాల సంగీత రూపకము రచన: కాటూరి వెంకటేశ్వరరావు 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-40 టి బృంద, టి.ముక్తపదములు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భారత్-చైనాభూతం, 9-30 క్షేత్రయ్య: ఢిల్లీ నుండి రిలే, 10-00 భక్తిరంజని, 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి జనగణమన.

దేవరకొండలో 6 ఏళ్లబాలికదుర్మరణం

దేవరకొండ; ఆగస్టు 10

దేవరకొండలో ఈ నెల 9న ఆర్. టి.సి బస్సుడిపోవద్ద ఒక ప్రైవేట్ సర్వీసుకు సంభవించిన ప్రమాదంలో 6 ఏళ్ల వయస్సుకల ఒక పద్మశాలి బాలిక మరణించినది. బాలిక కడుపులోనుండి ప్రేగులు బయటపడిన విధ్రైవర్‌ను పోలీసులు అరెస్టుచేశారు. కేసుదర్యాప్తు చేస్తున్నారు ఈ సూచనను తిరస్కరించారు.

9 వ సంయుక్త వారం

ఆర్. సి. తల్వార్స్:

ఏక్ దిల్ సౌ అఫ్సానే

నిర్మాత, దర్శకుడు: ఆర్. సి. తల్వార్.
సంగీతం: శంకర్-జైకిషన్.

తా: రాజ్ కపూర్, వహీదా రెహమాన్, లలితాపవార్, టున్‌టున్.

అశోక్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

2వ వారం!

రీగల్-బారంగాబాద్

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

పాక్ అసెంబ్లీ ప్రెస్ గ్యాలరీకి విలేఖరుల గైర్‌హాజర్

రావల్పిండి, ఆగస్టు 10

పత్రికలపై ఆంక్షలు విధించే విషయము పాకిస్తాన్ ప్రభుత్వం పరిశీలనలో ఉందనీ చెప్పబడుతున్న విషయానికి వ్యతిరేకంగా రావల్పిండిలోని పత్రికా రచయితలు నిరసన సూచకముగానేమంగళగంటసేపు సమ్మెచేశారు.

పత్రికా రచయితలపై ఆంక్షలు విధించాలనీ, పత్రికలను హస్తగతం చేసుకోవాలనీ ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్న వార్తలను ఇంతవరకు అధికారికంగా ఖండించలేదు.

పాక్ అసెంబ్లీ నేడు సమావేశము అయినప్పుడు ప్రెస్‌గ్యాలరీ పూర్తిగా ఖాళీగా ఉండినది.

చౌదరీ ఫజల్ డిప్యూటీ స్పీకర్ దృష్టికి ఈ విషయం తీసుకవచ్చారు. పత్రికా విలేఖరుల గ్యాలరీలోనికి తిరిగి వచ్చేవరకూ సభ వాయిదా పడాలనీ సూచించారు. కానీ డిప్యూటీ స్పీకర్ సూచనను తిరస్కరించారు.

16 వ సంయుక్త వారం!

టూనీ వాకర్స్:

కౌన్ అప్నా కౌన్ పరాయ

సంగీతం: రవి. లిరిక్స్: షకీల్.

తా: వహీదారెహమాన్, జానీవాకర్, విశ్వకుమార్, నిరూపరాయ్, షమ్మీ, సౌదాగర్‌సింగ్.

లిబర్టీ-హైదరాబాద్ & ప్రకాష్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు శ్రీశాయ్‌టాకీస్ బోలారం సాగర్ నాందేడ్

—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

8వ సంయుక్త వారం

వాసువఫిలిమ్స్
అనుబంధాలు
కళ్ళకుడు రామకృష్ణ-లీఫిలిమ్స్

రాయల్..హైదరాబాదుబండి
అంజలి..సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

4 వ వారం:

శ్రీనివాస్-వరంగల్

తాను చేసిన నేరాన్ని భార్యపైనెట్టిన భర్తను ఆమె ఏం చెయ్యాలి?

నేటి రాత్రి నేటి రాత్రి

రాయల్ స్టుడియోస్:

దేవసుందరి

తా॥ కాంతారావు, జానకి, రాజనాల, ఎ. వి. సుబ్బారావు, శివరావు

రీగల్ - ఖైరతాబాద్

ఆటలు: 3-00 6-30, 9-30 గం॥

అద్భుత ఆకర్షణ: ఏడుకొండలస్వామి మాహాత్మ్యం రీల్ చూపబడును.

ఎస్. ఎన్. ఎ. పి. విడుదల.

16వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అవతరణకై త్యాగంచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు పూర్ణాహుతి రీల్ కూడా చూపించబడుచున్నది.

2వ వారం!

రహత్ మహల్ - ముషీరాబాద్‌లో

సి. కె. సి. వారి

పతిగౌరవమే సతికానందం
[తెలుగు]

తా: ఎస్. వి. రంగారావు, రమణాదేవి, శివాజీగణేశన్, పండరీబాయి, సంధ్య, జానకి, మాలిని మొ॥ వారు.

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30 మరియు 9-30.

ఫీ పాసులు పూర్తిగా నిలిపబడినవి

—ఉదయశ్రీ విడుదల.

4 వ సంయుక్త వారం

నిజాయితీగల ప్రేమగాథను చూచుటకు సిద్ధపడండి!

ఉత్తమ చిత్రాల వారి:

బిన్ బాదల్ బర్సాత్

తా: ఆశాపరేఖ్, విశ్వజిత్, నిషి, దేవకిషన్, మహమూద్.

దర్శకత్వం: జ్యోతిస్వరూప్. సంగీతం: హేమంత్‌కుమారు. పాటలు: షకీల్.

జమ్‌ఖుద్ మహల్ మనోహర్
(పూర్తి ఏర్ కండిషన్డు థియేటర్) హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు మోతీ-నాందేడ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

సుల్తాన్‌బజార్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 10

సుల్తాన్‌బజారు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం నిన్న జరిగింది. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయిక్ ప్రారంభోపన్యాసం చేశారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. రామ్‌దాస్ డిప్యూటీ స్పీకర్‌కు స్వాగతం చెప్పారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు మల్లేశం నివేదికను చదివా. సహాయ కార్యదర్శి గోపాల్. శ్రీ నాయక్‌కు పుష్పమాలలు కృతుల్ని కావి చారు. రమేశ్ సభికులకు కృతజ్ఞతలు చెప్పారు.

అతి త్వరలో విడుదల!

సరస్వతీ పిక్చర్స్:

రాణీ సంయుక్త

దరకృత్వం:- యోగానంద్.

తా: యం. జి. ఆర్. పద్మిని, రాగిణి, నంబియార్.

రాహత్ ముషీరాబాద్. రీగల్ హైదరాబాద్. ??? సికింద్రాబాద్.

—ఉష ఫిల్మ్స్ విడుదల.

సత్యమే భగవత్స్వరూపం

---మహాత్మాగాంధి

గాంధీ మహాత్ముని చిన్నతనంలో ఆయన హరిశ్చంద్రుని కథ విన్నారు. ఆయన మనస్సుపై అది హత్తుకుపోయింది. ఆ గాథ ఆయన జీవితాన్ని తీర్చిదిద్దింది. సత్యాన్వేషణలో ఆయనకు స్ఫూర్తి ప్రదమైంది.

తన ఆత్మకథలో మహాత్ముడిలా వ్రాశారు.

"ఈ నాటకం....."హరిశ్చంద్ర".....నా హృదయాన్ని ఆకర్షించింది. దాన్ని సందర్శించడానికి విసుగులేదు. నాకు అవే స్మృతులు-నేనే ఎన్నో పర్యాయాలు హరిశ్చంద్ర పాత్ర ధరించినట్లు.....ప్రతివారూ హరిశ్చంద్రునివలె సత్యపరాయణులెందుకుకారు? దివారాత్రాలూ ఈ ప్రశ్నే నా మదిలో మెదిలేది. హరిశ్చంద్రుడు నిలిచిన అగ్నిపరీక్షలన్నింటికీ నిలిచి సత్యానుసరణ కావించాలన్న ఆదర్శమొక్కటే నాకు స్ఫూర్తి నిచ్చింది. హరిశ్చంద్రుని గాథను అతరాలా విశ్వసించాను. నాకు హరిశ్చంద్రుడొక సజీవసత్యం. ఈనాడాగాథ చదివినా మునుపటివలె నామనస్సు ఆర్ద్రమౌతుంది; తలుచుకుంటేనే బాష్పాలు స్రవిస్తాయి."

పృథ్వీరాజ్ నటించిన

ఆదర్శలోక్ చిత్రం

హరిశ్చంద్ర తారామతి

తా: జయమాల, బి. ఎన్. వ్యాస్, ఉల్హాస్, తివారీ హెలెన్,

బాబ్లూ

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల

—రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్

(మొదటి పేజీ తరువాయి)

మన సాంఘికలక్ష్యాలను విస్మరించి రక్షణశక్తి పెంపుదలను జాతీయ ఆర్థిక వ్యవస్థను వినియోగిస్తే మన సాయుధ బలాలను దిగుమతులపై పునాదులపై నిర్మించుకున్నవారమౌతామని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో గత 12 సంవత్సరాలలో చెప్పుకోదగిన విజయాలు సాధించామనీ, జాతీయ దాయం 45 శాతం పెరిగి, దేశం అన్ని ప్రాంతాలలోనూ ఆర్థిక పురోభివృద్ధి కృషి పెల్లుబికినదన్నారు.

అయితే ప్రజల మధ్యగల ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలను మాత్రం తొలగించ లేకపోయామనీ, గ్రామాలలో భూసంస్కరణలు ప్రవేశపెట్టడంవల్ల దళారులను తొలగించగలిగామనీ, లక్షలాది రైతులకు భూమి హక్కు లభించినదనీ అన్నారు.

భూములులేని వ్యవసాయ కూలీల పరిస్థితిమాత్రం ఏమీ మెరుగుకాలేదనీ, నగర ప్రాంతాలలో మురికిపేటలలో నివసించేవారూ, రోజుకూలీలు, పాకీ పనివారి పరిస్థితి మెరుగవలేదన్నారు. గ్రామ, నగర ప్రాంతాలమధ్య వ్యత్యాసం తగ్గడానికి బదులు పెచ్చిందనీ, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయలేకపోతున్నామన్నారు.

ఎకరా పంట అభివృద్ధి చేయాలనీ, తృతీయ ప్రణాళికలో వ్యవసాయ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడినదనీ, చతుర్థ ప్రణాళికలో రక్షణ కార్యక్రమాల తర్వాత వ్యవసాయానికే అత్యధిక ప్రాధాన్యం యివ్వాలన్నారు.

ఆర్థిక, భౌతిక వనరులన్నీ ఇరిగేషను సౌకర్యాలు పెంపొందించడానికి వినియోగించాలనీ ఈ కార్యక్రమాలను దీర్ఘకాలం నిర్వహించాలనీ, రైతులకు పుష్కలముగా నీరు లభించేట్లుచేస్తే తప్ప ప్రయోజనంలేదనీ శ్రీమన్నారాయణ్ చెప్పారు. రసాయనిక ఎరువులు, మా మూలు ఎరువులఉత్పత్తి కూడ పెంపొందాలన్నారు.

పరిశ్రమలకు ప్రధాన ముడి సరుకులు సమకూర్చడానికి వ్యవసాయ ఉత్పత్తులను వెలపొందించవలసిన అవసరము వున్నదనీ, భారీ, ప్రాతిపదిక పరిశ్రమలస్థాపనకు విదేశమారకద్రవ్య సముపార్జనకుకూడ అది అవసరమనీ, భవిష్యత్తు ఆర్థిక పురోభివృద్ధికి వ్యవసాయమే పునాదిఅనీ, వ్యవసాయోత్పత్తులను పెంపొందిస్తేతప్ప ఆహార విషయంలో స్వయంపోషకత్వాన్ని గాని పారిశ్రామికఅభివృద్ధిని సాధించజాలమన్నారు.

గ్రామపరిశ్రమల అభివృద్ధి, అతి ముఖ్యమనీ పెద్ద, మధ్యరకం, చిన్న పరిశ్రమలు గ్రామాలకు విస్తరిస్తేతప్ప గ్రామాలు, పట్టణాలమధ్య వ్యత్యాసము తొలగగలదనీ విద్యుచ్ఛక్తి గ్రామాలకు పరఫరాచేయడానికి కృషి జరుగుతోందన్నారు.

"అమ్మవారి మహా పూజ"

హైదరాబాదు, ఆగస్టు 10

ఆగస్టు 4వ తేదీన నల్లపోచమ్మబాగ్ దారుషఫాకి, హరిజన బస్తీలో నల్లపోచమ్మదేవాలయములో "అమ్మవారి మహాపూజ" జరిగినది. భక్తులు చాలమంది దేవి దర్శనము చేసుకున్నారు. పూజ అనంతరము బస్తీ అధ్యక్షులు దేవిశంకరు మరియు నిమ్మనర్సిపక్షులు తదితరులు ఉపన్యసించారు. పూజారి దేవిమల్లయ్య వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

ఉస్మానియా రాఫిల్ గడువు పొడిగింపు

హైద్రాబాదు, ఆగస్టు 10

రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా పట్టభద్రుల సంఘం రాఫిల్ గడువును డిసెంబర్ 1963 చివరవరకూ పొడిగించింది. [ఎ. ఎస్. ఎస్.]

పాకిస్తాన్ అధికార పక్షం వెనుకంజ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ యొక్క కన్వెన్షనిస్టు ముస్లిం లీగుపార్టీ జాతీయ రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఉపఎన్నికలలో పోటీచేసే ఉద్దేశాన్ని విరమించుకుంది. ఎన్నికలకు సంబంధించినంతవరకూ ప్రతిపక్షాలన్నీ ఏకమై అధికారపార్టీని ఎదిరించాలని ప్రతిపక్షాలు చేసిననిర్ణయం పర్యవసానమే పై మార్పు.

ప్రఖ్యాత రాజకీయ విమర్శకుడు, "పాకిస్థాన్ టైమ్సు" పత్రిక మాజీ సంపాదకుడు శ్రీజస్. ఎ.సురేరి "నవ-ఇ-వాక్త్" పత్రికలో యిచ్చిన వ్రాశారు: "వస్తాదుకు మంచి తయారు తినిపించి సిద్ధంచేస్తే, తీరా కుస్తీ పట్టపచ్చేసరికి గోదాలోకి రానన్నా, అతనిదే గెలుపు అని ప్రకటించనున్నట్లుగా వుంది ఈ వ్యవహారం. ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ తనపార్టీచేసిన పిరికి నిర్ణయాన్ని ఎల్లా ఆమోదించాడని ఈయన ప్రశ్నించాడు. అధికారపార్టీకి ఎన్నికలంటే ఎంతభయమో తెలుసుకోడానికి యిదే తార్కాణమనీ, పూర్వపు రాజకీయ నాయకులను యిట్టి పథాను విమర్శించిన ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ యిప్పుడు వారి అడుగుజాడలలోనే నడుస్తున్నాడని కూడా ఈయన వ్రాశాడు.

ముస్లిం లీగు అధ్యక్షుడు ఖాజా నజీరుద్దీన్ రానున్న ఉపఎన్నికలలో నెగ్గడానికి ప్రతిపక్షాలన్నీ ఒకటైనాయని ప్రకటించారు.

సంస్కృత భాష పఠనానికి ప్రోత్సాహము

నవంబరులో ద్వితీయ అఖిల భారతవక్తృత్వపు పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

సాంప్రదాయ సిద్ధ పద్ధతులలో నిర్వహించబడుతున్న సంస్కృతభాష బోధన సంస్థల తాలూకు విద్యార్థులకు 1963 నవంబరులో ద్వితీయ అఖిల భారత వక్తృత్వపు పోటీలను నిర్వహించాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిశ్చయించింది. సంస్కృతభాష పఠనాన్ని ప్రజలలో ప్రోత్సహించటానికి అవిద్యామంత్రిత్వ శాఖ తయారుచేసిన పథకం క్రింద ఈ పోటీ జరుపబడుతుంది.

ఈ పోటీలో పాల్గొనటానికి ప్రతి రాష్ట్రం, ఒక ఉపాధ్యాయునితో సహా నలుగురు సభ్యులుగల జట్టును ఎన్నికచేసి పంపవచ్చును, సాంప్రదాయ సిద్ధపద్ధతులలో నడుపబడుతున్న సంస్కృత భాష బోధన సంస్థలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనటానికి వీలౌతుంది. అయితే విద్యార్థులు శాస్త్రి లేదా శిరోమణి ప్రిలిమినరీ లేదా ఆపాత్యాంశాలలో అందుకు సరిసమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి.

పోటీ ప్రారంభమవటానికి 24 గంటలు ముందు వారికి చర్చనీయాంశాన్ని అందజేస్తారు. వారు ఆ అంశంపై ప్రసంగం చేయాలి. సంస్కృత సారస్వతానికి సంబంధించిన ఈ క్రింది రంగాలలో ఏ ఒక్కదానినుంచైనా చర్చనీయాంశాలను నిర్ణయించవచ్చును:

1. సాహిత్యం. 2 వేదాంతం, 3 మీమాంస, 4 న్యాయవైశేషిక, 5 వ్యాకరణం, 6 సాంఖ్యాయోగం, ఇవి గాకుండా కొంతమందిని విద్యార్థులు సమస్యాపూర్తి, అంత్యాక్షరిలో పాల్గొనటానికి కూడా ఎన్నుకోవచ్చును.

ఒక్కొక్క రంగంలో ఉత్తములుగా ఎన్నుకోబడిన ఉపన్యాసకులకు పతకాలు బహూకరించబడుతాయి. దీనికి తోడు రొక్క బహుమతులు వరుసగా రూ 100, రూ 50 బహూకరించబడుతాయి.

ఒకరన్నిగుపిల్లుగూడాయేర్పాటు చేయబడింది. మొత్తంమీద ఏజట్టు రొక్క ప్రదర్శనం ఉత్తమముగా వున్నట్లు నిర్ణయించబడుతుందో ఆ జట్టుకు ఆ బహుమతి కూడా బహూకరిస్తారు,

ఈ పోటీ ఎక్కడ, ఎప్పుడు జరిగేది తర్వాత ప్రకటించబడుతుంది.

ఈ పోటీలో పాల్గొనవ తలచిన సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖలనుంచి యీ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చును.

గోల్కొండ ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 10

గోల్కొండ ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఆగస్టు 10వ తేదీన జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ అబ్దుల్ హాలీం, ఇతర సహోపాధ్యాయులూ ఎన్నికలను నిర్వహించారు. సంఘం అధ్యక్షుడుగా బి. వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా ఖ్వాజా మొయినుద్దీన్ ఎన్నికయినారు.

పొగ పీల్చటం-ఆనందదాయకము, ఆరోగ్య కరము

పొగ పీల్చటం-దురలవాటే. మానపుడి ఆరోగ్యానికి అది మంచిది కాదన్నదీ నిజమే. కానీ ఇదొక అలవాటుగా బాగా ప్రపంచమంతటా వ్యాప్తి కొచ్చింది దీనిని పరిమితం చెయ్యాలన్నా అది సాధ్యపడే మాటకాదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత పరిస్థితిలో, పొగపీల్చే అలవాటున్న వారికి అది వారి ఆరోగ్యానికి చెరుపుచెయ్యకుండా మనం ఎంతవరకు తోడ్పడ గలుగుతాము? అన్న ప్రశ్నను వేసుకొని ప్రయోగాత్మకంగా ఆలోచించాలి. అప్పుడు మనము యదార్థానికి ఒక సరియైన నిర్ణయానికి రాగలుగుతాము, పొగాకులోని, ఆరోగ్యానికి భంగకరమైన విష పదార్థాలను తీసివేసి సిగరెట్లను తయారుచేసినట్టయితే దాని వలన విధంగా ఉల్లాసకరమైన మంచి అలవాటుగా మార్చి వెయ్యవచ్చు, అంతేకాదు ఆరోగ్యకరంగా దానిని రోగనివారణ, చికిత్సా, ప్రక్రియగా కూడా వెంపొందించవచ్చు.

పొగాకులో వున్న విషపదార్థము ఏమిటి? అందులో ఆల్కలాయిడ్ అధికంగా ఉంటున్నది. దానిలోని నికోటైన్ అనబడే పదార్థమువల్ల, ఆ పొగను పీల్చినప్పుడు స్టెనోకార్డియా, ఊపిరి తిత్తులకు సంబంధించినజబ్బులు, హృదయ రక్తనాళ వ్యాధులు, గాస్ట్రయిన్, ఉబ్బసము, కురుపులు మొదలైన వ్యాధులు సంప్రాప్తమవుతున్నాయి.

మరి ఈ నికోటైన్‌ను పొగాకులో నుంచి తీసివెయ్యటానికి మార్గం ఏది? ఫిల్టర్ పెట్టి సిగరెట్లను తయారుచేస్తే కొంతవరకు ఈ జబ్బుని అరికట్ట వీలవుతున్నది. ఇంతకంటే నమ్మకమైన సాధన మరొకటి ఉన్నది. పొగాకును యెండకట్టి అత్యధిక ఉష్ణోగ్రతలలో వడపోతపట్టాలి. అప్పుడు దానిలోని నికోటైన్ పోతుంది. ఆపొగాకుతో తయారయిన సిగరెట్లకు ఘాటు, రుచి ఏమీ ఉండవు. బెడుకాలినట్టు సిగరెట్ కాలుతుంది. అందుచేత ఆ సిగరెట్లు ఎవరికీ ఆమోదకరముగా ఉండవు.

సిగరెట్టులోని నికోటైన్‌ను తీసివేసి దేహానికి ఉపయుక్తమైన కొన్ని ఆల్కలాయిడ్లను దాని తో చేర్చే గ్రాఫ్టింగ్ పద్ధతులను మేము ప్రవేశపెట్టాము. పొగాకులోని నికోటైన్ ఆకుల్లో కాకుండా అసలు దెట్టు వేరులోనే ప్రధానముగా ఏర్పడుతున్నదని పరిశోధనలవల్ల స్పష్టపడ్డది. 1936 నుండి 1948 వరకూ ఈ సంబంధంగా అనేక ప్రయోగాలు జరిగాయి. పొగతోటలో పొగాకుతో పాటు ఇతర మొక్కలను కూడా వేటినయినా పెంచినట్టయితే పొగాకు కుమపులోని నికోటైన్, ఆమొక్కలకు కొంతవరకు పాకి, పొగాకువేరులో కొన్ని కొత్త ఆల్కలాయిడ్‌లు చేరుతాయనిధ్రువపడ్డది. ఈ విధంగా కలగలుపు సాగు మంచిదే అయినా అచరణలో అది ఎంతవరకూ ఫలప్రదమవుతుందోనని ఎవ్వరూ అంతముందుకు రాలేదు. పెద్దఎత్తున ఈ గ్రాఫ్టింగ్ (అంటుకట్టే పద్ధతి) కృషిని కొనసాగించటముపై ప్రయోగాలను జరుపవలసివచ్చింది.

1960-62మధ్య జరిపిన పరిశోధనల బట్టి సోలన్‌సియా జాతికి చెందిన మొక్కలతో పొగాకును కలగలుపుగా తోటలలో వెయ్యటం మంచిదని స్పష్టమైంది. పొగాకుతోపాటు టొమాటో మొక్కలను పెంచటము దృష్ట్యా మిక్కిలి ఉపయోగకరమని అనుభవములో ధ్రువపడ్డది. ఇట్లా పెంచినప్పుడు కాపు కూడా ఎక్కువ రావటానికి వీలున్నది, రుచికరమైన సాగులో అనుసరించవలసిన ప్రత్యేక పద్ధతులు కూడా ఏవీలేవు.

ఈ విధంగా గ్రాఫ్టుచేసి పెంచబడిన పొగాకును రకరకాల రసాయనిక సాధనాలతో పరిశీలించి చూశాము. అందులో నికోటైన్‌కు బదులు "దతూరా స్ట్రమోనియమ్" - అట్రపైన్, స్కాపోలమైన్, హియోసియమైన్ 0.063 మొదలు 0.112 ప్రతిశతి ఎక్కువ వస్తూ వచ్చింది. రకరకాల ఆల్కలాయిడ్లు ఆపొగాకులో చేరుకుంటూ వచ్చాయి. అపధీకరణ ప్రక్రియలద్వారా జరుపబడిన పరీక్షలవల్ల ఈపొగాకుసాగు పొగ ప్రాణులకు హానికరమేనికాదని తేలింది. ఈకొత్త పద్ధతిన సాగుచెయ్యబడిన పొగాకులో నికోటైన్ గుణాలు లుప్తమై పోవటమేగాక, పొగాకు వాసన, రుచిలో ఏ విధమైన మార్పులూ రాలేదు.

టొమాటో, దతూరా స్ట్రమోనియమ్‌లతోపాటు పెంచబడిన పొగాకులను మేము "నూట్రల్ టబాకు" "ఆస్ట్రో టబాకు" అన్న పేర్లనుపెట్టాము.

(క్రిస్టోఫర్ యోగిదాస్)

గవర్నర్‌కు రిపబ్లికన్ పార్టీచే మెమోరాండం సమర్పణ

హైదరాబాదు, ఆగస్టు 10

రాష్ట్ర రిపబ్లికు పార్టీ ప్రతినిధి వర్గము నిన్న గవర్నరు శ్రీ నరేంద్ర రాజ్‌భవన్‌లో కలుసుకుని ఒకమెమోరాండం సమర్పించారు. అందులో అవసరమైన ఆహారపదార్థాల ధరల పెరుగుదల, అదనపు పన్నుల మూలముగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని వివరించారు. పార్టీప్రతినిధి వర్గములో రిపబ్లికన్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీమతి జె. ఈశ్వరిబాయి మరిఇద్దరు సభ్యులూ ఉన్నారు.

వ్యవసాయ కూలీల కనీసపు వేతనములు నిర్ణయించాలనీ, బస్సుఛార్జీలలో పెరుగుదల ఉండకూడదనీ ఆ మెమోరాండంలో పేర్కొన్నారు. నిర్బంధపొదుపు పథకం సాలీనా 5000/రూ. పైబడిన వారికి వర్తించాలని కూడా పేర్కొన్నారు.

ఇలాంటి మెమోరాండంనే రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి కూడా సమర్పించారు. రిపబ్లికన్ పార్టీ నిన్నటి రోజును నిరసనదినంగా పాటించారు.

[ఎ.ఎన్.ఎస్.]

వార్డు ఆత్మహత్య చేసుకున్నట్లు జూరీ నిర్ణయం

లండన్, ఆగస్టు 9

డా॥ స్టీఫెన్ వార్డు ఆత్మహత్యచేసుకున్నట్లు 7 గురు సభ్యులుగల జూరీ తన నిర్ణయాన్ని ప్రకటించింది.

6వారాలపార్లమెంటు వర్షాకాల సమావేశం

ప్రభుత్వంపై అభిశంసన తీర్మాన ప్రతిపాదనకు ప్రతిపక్షాల సన్నాహాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆగస్టు 13వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశంలో ప్రధాని నెహ్రూ కాశ్మీర్ తదితర అంశాలపై విఫలమైన ఇండో-పాకిస్తాన్ సంప్రదింపులగూర్చి వివరిస్తారు.

ఆగస్టు 14వ తేదీన వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్‌మిటర్ గూర్చి ఇండియా యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందముపై ప్రధాని నెహ్రూ ప్రకటన చేస్తారు.

కేంద్రప్రభుత్వ ఆర్థిక తదితర విభాగాలపైఅసంతృప్తిని ప్రకటిస్తూ ప్రభుత్వంమీద అభిశంసన తెలిపేతీర్మానాన్ని ప్రతిపాదించుటకు పార్లమెంటులోని ప్రతిపక్షాలు సన్నాహాలుచేస్తున్నాయి.

ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానాన్ని ప్రకటించే ఉద్దేశ్యాన్ని వెల్లడించిన భారత కమ్యూనిస్టుపార్టీ, భారత విమాన దళ సిబ్బంది శిక్షణకయి పాశ్చాత్యరాజ్యాలతో కుదుర్చుకున్న ఒప్పందంపై వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందము తన విమర్శకు ప్రధాన ప్రాతిపదికగా తీసుకొనగలదని చెప్పబడుతున్నది.

ఆరువారాలపాటు జరిగే పార్లమెంటు సమావేశసందర్భంగా ఈ నెల 12న కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశమవుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్ని కలిసికట్టుగా వ్యవహరించ ప్రయత్నిస్తున్నందున పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులంతా సమావేశంలో మొదటినుండి పాల్గొనాలని ఆదేశించినటుల తెలుస్తున్నది. పార్లమెంటు సమావేశపు మొదటివారం చాలా హడావిడిగా ఉండగలదని తలచవచ్చును.

భారత ప్రభుత్వం

ఆహార, వ్యవసాయ మంత్రాంగం

రీజనల్ డైరెక్టర్ (ఆహార; సరఫరాలు) రీజన్, 123, మౌంట్ రోడ్, మద్రాసు/6. ప్రభుత్వంచేనిర్ణయించబడ్డ ఏ ఇతరతేది లేక 21-9-1963 నుండి 2 సం॥ లకు కృష్ణా కెనాల్ సెంట్రల్ వోర్కేజిడిపోలో, ఆహార ధాన్యములు, పిండి, చక్కెర, ఎరువులు, ఇతర వాణిజ్య సరుకులు, నార/ ట్వయిన్ బాల్స్ నిర్వహణకు లేబర్ మరియు రవాణా పనికొఱకు 4-9-63 సా॥ 4-0 గం॥ వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అంచనా ఖరీదు: రు. 51,000/- (షుమారు) టెండరు ఫారముల ఖరీదు సిట్టుకు రు. 15/- ఇతర వివరములకు 10-8-63 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

DA-XIV (222/63.

నేటి రాత్రి

ఎల్లరనూ ఆకర్షించి అలరించగల అసమానచిత్రమని చూచినవారు మెచ్చుకుంటున్నారు....

మేటి సాహస రమణీయ జానపదగాథను మీరూచూడండి!

మద్రాస్ సినీ లేబొరేటరీ వారి:

సర్వాంతకుడు

(తెలుగు)

దర్శకత్వం: రామన్న.

తా: ఇ. వి. సరోజ. కుచలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం, పద్మినీ, ప్రియదర్శిని, జెమినిచంద్ర.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

- ఎస్. ఎస్. ఎ. పి. విడుదల,

సవరణ

ఈ క్రింద చూపబడిన అస్తులను తేది 9-8-1963 రోజున ప్రకటించబడియుండెను. దనుక వీటియందు యున్న కొన్ని తప్పులను సరిదిద్దుకోవలసినదిగా కోరబడుచున్నది.

	తప్పులు.	ఒప్పులు.
1. వరుससంఖ్య (6), కాలం నంబరు 2, ఇంటినంబర్	3-3-38-	3-3-68.
2. " " (8), " " " సర్వెనంబర్:-	69/2-	96/2.
3. " " (14), " " " సర్వెనంబర్:-	25-	2.

స్పెషల్ తహసీల్దార్

ఎక్సైజ్ బాకీలు

హైదరాబాద్ జిల్లా.

స్థానము: హైదరాబాద్ కలెక్టర్ ఆఫీసు.

తేది/ 9-8-1963.

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రాడక్ట్స్ లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-18.

వెంటనే కావలెను

(1) ఆల్ గార్డ్ హెవీడ్యూటీ బేల్స్‌పై అనుభవంగల టర్నర్లు.

(2) 5 సం॥ కనీస అనుభవంగల ఫిట్టర్స్.

(3) 5 సం॥ కనీస అనుభవంగల వడ్రంగులు.

(4) పాడర్స్, ప్లానర్స్, మిల్లింగ్ మిషన్, స్లాటింగ్ మిషన్ లపై పని చేయగలిగిన మెషినిస్ట్స్.

(5) ఆర్క్ వెల్డింగ్, గ్యాస్ కట్టింగ్‌లో అనుభవం వున్న వెల్డర్స్.

యోగ్యతలు, అనుభవంబట్టి వేతనం ప్రారంభించబడును.

యోగ్యతలు, అనుభవం పేర్కొనుచు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

నేటి రాత్రి నేటి రాత్రి

పారిశ్రామికవేత్తగా నటించి పరిచిన స్వార్థపరుని పంజానుండి విముక్తుడై తన తప్పెంచుకొని మంచిరోజులకై ముందడుగేసిన ప్రేమికుల గాథ-

సన్నిహితమైన మానవవిలువలను జనబాహుళ్యమున్న చిత్రం

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచిరోజులు వస్తాయి

నిర్మాత: ఎస్. భావనారాయణ దర్శకత్వం: బి. విశ్వనాథం సంగీతం: కోదండపాణి

తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, చదలవాడ, శ్రీధర్ జని (జూనియర్) రాజశ్రీ, సురభి బాలసరస్వతి.

సాగర్- హైదరాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30. ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి- వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

గురువారం 15-8-63 మధ్యాహ్నం 12 గంటలకు గొప్ప విడుదల

అతని మనస్సంతా గత వైభవంమీదనే—అందుకే నేటి తరం భవిష్యత్తుమీద చిన్న చూపు వర్తమానంతో భవిష్యదాదర్శాల చిరసంఘర్షణను చిత్రించిన గాథ.

వసంత్ జోగ్లేకర్స్:

ఆజ్ ఔర్ కల్

పాటలు: సాహిర్. సంగీతం: రవి.

కథ: పి. ఎన్. దేశపాండే సంభాషణలు: అక్తర్ - ఉల్ - ఇమాన్

తా॥ అశోక్‌కుమార్, సునీల్ దత్, నందా, తనూజా, సుధీర్‌కుమార్, ఆగా, కమల్.

దిల్షాద్-హైదరాబాద్ మినర్వా-సికింద్రాబాద్

ఆగస్టు 15 వ తేదీ గురువారం నుండి 18 వ తేదీ బుధవారం వరకు

4 ఆటలు: మధ్యాహ్నం 12 గంటలు, 3-15, సా॥ 6-30, రాత్రి 9-30.

దిల్షాద్‌లో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు, మినర్వాలో ఆటల వేళలకు అడ్వాన్స్ బుకింగ్.

దిల్షాద్ విడుదల.

Edited Printed published by N. Narotham Reddy M. A. for the Golkonda publications Ltd. at golkoda printing press Hyderabad A. p.